
నా ఉత్తరం నీ చేతిలో ఉండే వేళకి నేను విశాఖలో ఉంటాను. ఇలాగ పారిపోవటానికి కారణం ఏమిటని నీవు ఆశ్చర్యపోతున్నావు గదూ! కారణం నీవే, లేదా మన ప్రేమ. నేను ఒకరి సమక్షంలో ఒకరం వుంటూ, విడిపోవడం ఎలా సాధ్యం? అందుకే, ఈ ధైర్యం చేశాను. నిన్ను చూడకుండా, నీతో మాట్లాడకుండా, గుండె రాయి చేసుకొని, పారిపోయి




పిరికిదాన్ని, అవునా! ముఖంకూడా చూపించలేక, ఉత్తరం వ్రాసి పారిపోతున్నాను. అవును, కృష్ణా, నీతో ముఖాముఖి మాట్లాడితే, ఒక్కసారి నీ ముఖం చూస్తే, ఇలాగా పారిపోలేను గదా మరి! నా నిగ్రహం నీళ్లుకారి, నీ పాదాలమీద వాలిపోతానుగదూ! ఆ ధైర్యం, తెగింపు నాలో లేక పోబట్టే ఈ పలాయనం. మనం ఎన్ని మార్లు ప్రయత్నించలేదు. దూరం కావాలని. కానీ, కాగలిగామా! వచ్చాను.

మన ప్రేమ ఇలా మోడువారుతుందని ఏనాడైనా ఊహించామా చెప్పు. నేను మరొకర్ని పెళ్లాడబోతున్నానని, చెప్పే ధైర్యం ఏదీ! ఎందుకు చెప్పలేకపోయాను. నిన్ను మనసారా ప్రేమించాను గనక. ఈ పని నేను చేశాను. కానీ నీవు చేస్తే సహించలేను. అదే ఆడదానిబలహీనత. తను ప్రేమించిన వానిని కాదని, మరొకర్ని పెళ్ళాడుతుంది. అవ

ప్రియుడే తనను కాదని మరొకర్ని పెళ్లాడితే అసూయతో కాగిపోతుంది స్త్రీ నైజం. ఇంత ఘోరం జరిగినా, నేను బతికేఉన్నాను. ముక్కు మొహం ఎరగని మనిషితో కాపరం చేస్తో, ఎన్నడూ ప్రేమించలేని వ్యక్తితో కట్టుబడి ఉన్నాను. ఎందుకో తెలుసా! నిన్ను ఆరాధించడంకోసం కాదు. పాప కోసం! కన్నపాపను ద్వేషించ లేని దాన్ని, ప్రియుని సుఖంకోసం బిడ్డ సుఖాన్ని త్యాగం చేయలేక.

నిన్ను ప్రేమించకుండా ఉండలేను కృష్ణా! అనవరతం నీ కోసం తపిస్తాను, అనుక్షణం నీ రూపం చూస్తా, నిన్నే ఆరాధిస్తాను. ధ్యానిస్తాను. నా బాధ భావం ఏమని చెప్పేది. ఎందుకు చెప్పడం! చెప్పి ప్రయోజనం? నీకు తెలీదా, నామనసు? మాటలతో మన మనసుల్ని కొలుచుకున్నాంకదా! మాటలకందని మధురభావాన్ని పంచుకున్నాంగదా!

నా పెళ్ళి అయిన కొత్తలో మనం కలుసుకున్నాం, జ్ఞాపకం వుందా! ఏమేమన్నావు? 'మనం ఎప్పటికీ కలుసుకోకపోవడమే మంచిదేమో మాధవీ!' అన్నావు. నాకు జ్ఞాపకమే! ఆ మాటలు మోయలేని బరువు నేను మోశాను. ఎందుకు? నీవు నన్ను అంతగా ఆరాధించావు గనకనే నే పాపిష్టి దాన్ని. ఏంచేయను చెప్పు! నాకు మాత్రం యిష్టమైందా! తప్పనిసరి! నన్ను అందలాలలో పెట్టిఆరాధించేనిన్ను ఎలా వదులుకోగలను, మనం ఒకరికొకరిలో ఒకరం మరచిపోయినా మధుర క్షణాల్ని ఎలా మరువగలను... ఆ సుఖసుషుప్తిని ఎలా మర్చిపోతాను. మధుర స్మృతులతో నా హృదయంనిండి, పునీతమైపోయింది ఆ క్షణాలను కలుషితం చేయడం నాకిష్టంలేదు. నేడు చేదుగా కటికి చేదుగా వుంది.

కృష్ణా, ఒక్క ప్రార్థన మన్నించు నా కోసం. నేను బలహీనురాల్ని. నా ఉత్తరాలకు, దయచేసి సమాధానం రాయకు. ఆయన కళ్లబడితే ప్రమాదం. నీకు ఉత్తరాలు రాయడం మానుకోలేను. ఏం చేయను. పాప కోసం ఈ త్యాగం చేశాను. నీపై మమత చంపుకో గలిగి కాదు.

నేను కావడానికి రఘు భార్యను, అయినా, నీ దాన్నే ... ఎప్పటికీ నీ దాన్నే కృష్ణా ... దిగులుపడి నీ ఆరోగ్యం పాడుచేసుకోకు... ఎప్పటికైనా మనం కలుసుకుంటాం

ప్రియమైన
—మాధవి"

ఉత్తరాన్ని ఉదయం నుండీ పది సార్లు అయినా చదివాడు కృష్ణ... నోటికి వచ్చేసింది కూడా. పైగా, "ప్రియా" అని సంబోధించింది. ఉత్తరం చదవగా చదవగా, మైకం కమ్మి నిషా ఎక్కుతోంది...

చివరి సిగరెట్ వెలిగించాడు. గదినిండా సిగరెట్ పీకలే! క్రింది పెదవి కసిదీరా కొరికి ఆలోచించాడు.

"డామిట్ నాకు పిచ్చి ఎక్కుతుంది" అనుకున్నాడు. ముఖం కడుక్కొని, బట్టలు మార్చుకున్నాడు. ఎక్కడి-

కైనా పారిపోవాలి, మాధవి జ్ఞాపకాలు తనను వేటాడనంత దూరం పారిపోవాలి, ఎక్కడకైనా సరే. క్లబ్బుకు వెడితే! అక్కడా అమ్మాయిలే!

రహస్యంగా ఒక విస్కీ బాటిల్ సంపాదించి, గదికి చేరాడు. నిషా ఎక్కి, విసుగు పుట్టేవరకూ తాగాడు... ఒళ్ళు తెలియకుండా పడిపోయాడు.

♦ ♦ ♦

బాబా గార్డెన్స్ అందాన్నంతా తనలో కేంద్రీకరించుకొన్న గార్డెన్ లో అందమైన మేడ. హారన్ పార్క్ చేసి, లోపలకు రాగానే ఎదురై చిరునవ్వుతో స్వాగతం చెప్పింది మాధవి. సోఫాలో కూర్చుని, షై విప్పుతుండగా, మాధవి బూటు లేసులు వదులు చేస్తోంది. రఘు యధాలాపంగా చూస్తూ—

"రాత్రికి ఓ ఫ్రెండ్ భోజనానికి వస్తున్నాడు."

"ఏవరా ఫ్రెండు?" అడిగింది అలవోకగా.

..."కృష్ణ అని, అన్నట్టు మీ ఊరే! ఎప్పుడైనా చూచే వుంటావు."

మాధవికి అనుమానం వేసింది. ఆ కృష్ణ అయివుంటాడని. రఘు చెప్పుకుపోతున్నాడు.

"అతని వైఫ్ నా క్లాస్ మేటు సుగుణ అని చాలా బావుంటుంది. పెళ్ళికి వెళ్ళలేకపోయాను. యూనివర్శిటీ పనిమీద వచ్చారుట. ఇందాక సుగుణ ఫోన్ చేసింది వెళ్ళి కలుసుకున్నాను. రాత్రికి డిన్నర్ కి పిలిచాను."

అయితే అతనే అనుకున్నది. కృష్ణ భార్యసుగుణఅనివిన్నది. కానీ ఎప్పుడూ చూడలేదు. వెంటనే మొహం మాడిపోయింది. అది గుర్తించాడు రఘు.

"ఏం! సుగుణ అందగత్తె అనేసరికి అలా అయిపోయావ్? మీ ఆడవాళ్ళతో వచ్చే చిక్కేయిది. మరొక ఆడదాన్ని పొగిడితే సహించలేరుగదా" ఛలోక్తి విసిరాడు.


ఆమెకళ్ళు ఆర్ద్రమైనట్టు రఘు గమనించలేదు. "వద్దండీ! వారిని పిలవకండి" అన్నది భారంగా.

"వీల్లేదు! మాధవీ"! మాటయిచ్చాను.

* * *

"పూజ్యులైన శ్రీ వారికి ......

నమస్కారాలు ... శ్రీవారు అనే అర్హత పోగొట్టుకుని, అలాగే సంబోధించినందుకు మన్నించండి. నా ఉత్తరం మీకు అందేసరికి నేను గుంటూరులో ఉంటాను. అంటే నా కృష్ణ సాన్నిధ్యంలో ఉంటానన్న మాట. కృష్ణను గురించి మీకు చెప్పవలసింది లేదు. మీ స్నేహితురాలు సుగుణ భర్త కావచ్చు. కాని, మేం ఎంతో కాలంగా, గాఢంగా ప్రేమించుకున్నాం. ఆ విషయము మీకు తెలియదని ఎలా అనుకోను. తెలుసు. తెలిసీ తెలియనట్టు నటించారు. నేను వద్దని, కన్నీరు పెట్టుకున్నా వినకుండా ఆనాడు కృష్ణను, సుగుణను భోజనాలకు పిలిచారు. నిశ్చల తటాకంలో ఒకరాయి విసిరారు. ప్రశాంతంగా ఉన్న నా మనస్సులో కలకలం బయలుదేరింది. పరిస్థితులకు




తలవొగ్గి, రా జీ వ డి బ్రతుకుతున్న నాలో ఒక శకలం చెలరేగింది.

అది అంతింతై, ఇంతంతై, నన్ను పూర్తిగా కమ్మింది. స్వాధీనం తప్పిపోయింది. నా ప్రేమ అపవిత్రంకాదు కనకనే, కృష్ణను చూడగానే, నాలో ప్రేమ చైతన్యం కలిగింది. అది జలపాతం అయింది. ఇంక నిలవలేను. పదేళ్ళు సంసారం చేసినా, నా ప్రేమ మీకు అంకితం కాలేదు.

కృష్ణ రాకతో నేను పరాధీనవయ్యాను. బేబీ పెద్దది అయింది. నా అవసరంలేదు. నేను లేకపోయి నా మీరు సాకుతారు. అందుకే బేబీకి నాకన్న మీదగ్గర ఎక్కువ మాలిమి చేశాను.

ఈ వ్యాఖ్య అవసరంలేదు. దీనికి అర్థమూలేదు. నేనూ, కృష్ణ యిద్దరం బలహీనులమే ఒక విధంగా. ఇద్దరం స్వార్థపరులమే. మగుణకి అన్యాయం జరుగుతుంది. ఏం చేస్తాం. వారిపిల్లలు పెరిగి, పెద్దవారవుతున్నారు. తల్లిదగ్గర పెరుగుతారు. వారికి బాగా ఆస్తి వుందిగా. జరిగినంతకాలం వృధాగా జరిగిపోయింది. బ్రతుకులు మోడ వారిపోయాయి. ఇప్పుడైనా చిగిర్చి పుష్పించాలి. ఫలవంతం కానవసరం లేదు. ఇద్దరం శేష జీవితాన్ని కలిసి జీవిస్తాం.

విడాకులు కావాలంటే యిస్తాన మీకు. సుగుణ అంగీకరిస్తే, నేను కృష్ణ పెళ్ళిచేసుకుంటాం. లేదా ఒ గుడిలో ఉంటాం సుఖంగా. అ చాలు. చాలావయసు అయిపోయింది లాంఛనాలు అవసరంలేని స్థితి జంటగా కలిసివుంటే చాలదా!

అందరూ వేలెత్తి చూపుతారు. నాకి తెలుసు. రఘు భార్య ఈ పని చేసి దంటారు అంతేగదా! పదేళ్ళు మీ భార్యగా ఉన్నందుకు ఈ మాత్రం

క్షమించలేరా! మీరు క్షమిస్తే చాలు, ఇంకేం కోరను.

—మాధవి.

*   *   *

గుంటూరు చేరుకున్న దే గాని మాధవి, కృష్ణను కలుసుకోవడం పడ లేదు. కొన్నిరోజులు ఉపేక్షించింది. ఎదురుచూచింది: తాను వచ్చినట్లు తెలియ జేసింది... కాని సమాధానం లేదు. తెగించి, తన నిర్ణయం తెలియ జేస్తూ వుత్తరంవ్రాసింది. కృష్ణ సమాధానం ఆమెను కలవర పరిచింది. అలాటి సమాధానం మాధవి ఊహించ లేదు.

"శ్రీమతి మాధవి గార్కి,

ఆశీస్సులు, మీరు వ్రాసిన లేఖకు వెంటనే సమాధానం యివ్వలేకపోయి నందుకు క్షమించమని అడగడం లేదు నేను. అసలు సమాధానం యివ్వడం అయునా, సుగుణ వత్తిడివల్ల ఈమాత్రం వ్రాస్తున్నాను.

మీరు వ్రాసిన వుత్తరం నాకన్న ముందుగా, సుగుణ చదివింది.కారణం, మామధ్య రహస్యాలు లేకపోవడమే. నా ఉత్తరాలన్నీ తనే ముందు చదివే స్తుంది. ఆమె చదివిందనికాదు. నీస్థితికి నాకన్నా, సాటి ఆడది అయిన సుగుణ ఎక్కువబాధపడ్డది. మరొక కారణం, నీవు రఘు యిల్లాలివి కావడమే. 'రఘు' సుగుణా మిత్రులు ... కేవలం మిత్రులు.

నన్ను నమ్మ మాధవీ! నిన్ను ప్రేమించాను. ఆజ్ఞాపకాలు నాలోనూ వున్నాయి. బహుశా జీవితాంతం జ్ఞాపకాలుంటాయి. కానినేను బాధ్యత విస్మరించలేను, పదేళ్ళనాటి కృష్ణ కాదుగా ఈనాడు నేను. ఆనాడు ప్రేమ తప్ప ప్రపంచం లేదనుకున్నాను. నీవు తప్ప మరొక ఆడది లేదను కొన్నానేమో! ఈనాడు నాకు కొన్ని బాధ్యతలున్నాయి. మగవాడికి బాధ్యతలు ముఖ్యం. ప్రేమలు తర్వాత. సుగుణ, పిల్లలు నాపైన ఆధారపడ్డ వారు. డబ్బుకోసం కాదు. సుగుణకు నాకన్న ఎక్కువ డబ్బేఉంది. ఆమె కన్నవారు కులీనులు. ఆమె ఒక్కతే బిడ్డ. డబ్బుకాదు సభ్యసమాజంలో గౌరవంగా బ్రతకటానికి అలవాటు పడ్డ సుగుణకు భర్త, పిల్లలను ప్రేమించే తండ్రి అవసరం. నేను ఆ అవసరం గుర్తించాను.

త్యాగంచేసి, నీవు అందించే ప్రేమకు నేను అనర్హుణ్ని, అనుకుంటు న్నాను. సుగుణ, రఘుకు ఉత్తరం వ్రాసింది నీ విషయం... అతను, మొన్ననే వచ్చి వెళ్ళాడు. నీ పిచ్చి చేష్టలకు నవ్వుకున్నాడు పాపం! నీవు గావస్తే, తనకేం అభ్యంతరం లేదుట. అసలీ అధ్యాయం ఉన్నట్లే మరచి పోగలనన్నాడు. రఘులో క్షమ జాస్తి. నిన్ను ఎప్పటిలా గౌరవించి, భార్యగా నిన్ను పూజిస్తాడు. దయచేసి వెళ్ళు. బేబీ నీకోసం దిగులుపడ్డదిట. నా గురించి ఆలోచించకు... వెంటనే విశాఖ వెళ్ళిపో...

— కృష్ణ."

మూడు రోజులు ఆలోచించి మాధవి సమాధానం వ్రాసింది.

'డియర్ కృష్ణా!

నీ లేఖ అందింది. నా ఉత్తరం నీ చేతుల్లోకి చేరే సరికి, నేను చాలా దూరం వెళ్ళిపోయి వుంటాను. ఎక్కడికి అని అడగవద్దు. శాశ్వతంగా వెళ్ళి పోతున్నాను. క్షమించు. నిన్ను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించాను కృష్ణా.

నీవుతిరస్కరించినతర్వాత బ్రతకడం అర్థం లేదు. ఎందుకోసం బ్రతకను? ఇంతకాలం ఈరోజు కోసమే బ్రతుకు సాగించాను. దూరమైనా నీ సన్నిధినే ఊహించుకుంటూ జీవించాను. పిల్లలు పెద్దవాళ్లు అయినాక వారి బాధ్యతలు తీరాకనైనా యథేచ్ఛగా కలిసివుందా మనిబంగారు కలలుకన్నాను. కానీ నా కలలన్నీ కరిగిపోయాయి. నీవు నన్ను ద్వేషించలేదు అది చాలు.

ఇది నీ కలవాటే కృష్ణా... ఎప్పుడూ నీ నిర్ణయాలకు వ్యతిరేకంగా లేవు నీవు, నిజమే. నీకు బాధ్యత లున్నాయి. కోరికలను, ప్రేమను, బలి చేశావు. కానీ నేను బలిచేయలేదు. ప్రేమకోసం, కోర్కెలను తీర్చుకోవడం కోసం, బాధ్యతను, జీవితాన్ని బలి చేశాను. అదే తేడా నీకూ, నాకూ. ప్రేమకోసం ... చచ్చిపోతున్నాను.

ప్రేమ విలువ పురుషునికంటే స్త్రీకే ఎక్కువగా తెలుసు. నాకు మరీ బాగా తెలుసు. నీలాగా, పెద్ద లక్ష్యాలు లేవు నాకు. ధైర్యమూ లేదు. కోరికాలేదు.- బాధ్యతలు నిర్వహించాలని. అందుకే జీవితాన్ని అంతం చేస్తున్నాను.

నిన్ను అవహేళన చేయడం కాదు,


# ప్రకటనకర్తలకు
# మనవి

తెలుగు పత్రికావీధిలో దిన దిన ప్రవర్ధమానంగా, విస్తృత ప్రచారం, విశేష ఆదరణపొందుతున్న జయశ్రీ మాసపత్రిక వ్యాపార ప్రకటనలకు ఉత్తమ సాధనంగా వాణిజ్య, వ్యాపారవర్గాలు అందరి మన్ననలు పొందింది.

వచ్చేదే కొత్తరీతులతో, ప్రత్యేక ఆకర్షణలతో వెలువడనున్న జయశ్రీ జన్మదిన సంచిక (జూన్) మీ వ్యాపార ప్రకటనలకు యిదొక సదవకాశము.

| సైజు | పేజీలు | ఆకర్షణలు |
|---|---|---|
| మామూలు | ఎక్కువ | మరిన్ని |

## ప్రకటన రేట్లు

| | |
|---|---|
| పూర్తిపేజీ | రు 150 లు |
| సగం పేజీ | రు 80 లు |
| పావు పేజీ | రు 45 లు |

అన్ని వివరములకు :

జయశ్రీ సచిత్ర మాసపత్రిక

విజయవాడ-2

కృష్ణా! నేను ప్రేమించినంతగా, నీవు ప్రేమించలేదనీ అనడం లేదు. ప్రేమ వలయం దాటావు.

మన తత్వాలు వేరుకావు. నీవు వివేకం చూపావు, నా ప్రేమ హద్దులను, అవరోధాలను అతిక్రమించింది. నీ కోసం, నీతో సుఖించడంకోసం, సర్వం త్యాగం చేశాను. ఇప్పుడు నీవు లేకుండా బ్రతకలేను. నా ప్రేమ అమరమైంది. మరో లోకంలో నీ కోసం ఎదురు చూస్తుంటాను.

నేను స్త్రీని కృష్ణా! ప్రియురాలు ఛీత్కరించిన పురుషుని, భర్తగా ఆరాధించగలదు స్త్రీ. కానీ, ప్రియుడు కాదన్న స్త్రీని ఏ భర్తా భరించలేడు... నేను ప్రియుని కోసం, భర్తను, సంసారాన్ని, బంధనాన్ని త్యజించి వచ్చేను. ప్రియుడు కాదన్నాడు; తిరిగి భర్తను శరణు కోరలేను.. ఆ పని పురుషుడు చేయగలడు... తన భర్తకు ఒక ప్రియురాలు ఉండేదని తెలిసీ, స్త్రీ అతన్ని ప్రేమించగలదు. కానీ, తన భార్యకు ఒక ప్రియుడున్నాడని తెలిసిన ఏ పురుషుడూ ప్రేమించలేడుగదా, కనీసం క్షమించనైనా క్షమించడు.

కృష్ణా! ఒక్కమాట. చివరిమాట. నేను ఎప్పటికీ నీ దాన్నే ... మరే జన్మలోనో, మరో జన్మలోనో ...నీ ప్రియురాలిని, సహధర్మచారిణిని అయి తీరతాను ... మరచిపోకు...

నీ కోసం మరో లోకంలో
నిరీక్షిస్తోన్న మాధవి".

★

